క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



దెందులూరు ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దెందులూరు: విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ నిర్ణయం చరిత్రాత్మకమని విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు అన్నారు. శనివారం గారపాటి హైమావతిదేవి ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు హెచ్‌ఎం పీ.రామశర్మ అధ్యక్షతన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీరాజు, పేరెంట్ కమిటీ చైర్మన్ గంజి సునీల్ పాల్గొన్నారు.

అప్పనవీడులో..

పెదపాడు: అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు తోట పుష్పావతి అధ్యక్షతన 64 మంది విద్యార్థులకు దెందులూరు ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్ శనివారం ట్యాబులు పంపిణీ చేశారు.

కుట్టు మిషన్ల పంపిణీ

పెదవేగి : స్థానిక ఎస్‌ఎంసీ స్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా లయన్స్ గవర్నర్ గట్టెం మాణిక్యాలరావు, సెయింట్ జోసెఫ్ దంత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్, ఫాదర్ మతియాస్, హాజరయ్యారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎస్‌ఎంసీ పాఠశాల్లో 20 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 20 మంది వృద్ధులకు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్కూల్ చైర్మన్, చుక్కా అవినాష్‌రాజ్, ఎ శేషుకుమార్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నాగమ్మతల్లికి పూజలు

ఉంగుటూరు: కైకరం సుబ్రహ్మణ్య షష్ఠి తిరునాళ్ల ఆరవ రోజు శనివారం వైభవంగా కొనసాగాయి. ఒంగోలు డీఎస్పీ ఎం.సుధాకర్ దంపతులు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ దంపతులు, ఏలూరు త్రీ టౌన్ ఎస్సై వి.వెంకటేశ్వరరావు, జిల్లా ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ వి. రవికుమార్ దంపతులు నాగమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు, నాయకుడు పుప్పాల గోపి, శానం బాబ్జి, అనిల్, గంజి రవి శాలువా కప్పి సత్కరించారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

పెదవేగి : గార్లమడుగు పంచాయతీ గుమ్మడిగుంటలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమై గొౌటుకుల పార్థసారథి కుటుంబం నిరాశ్రయులయ్యారు. దీనిపై తపన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి స్పందించి బాధిత కుటుంబానికి తమ వంతుగా సాయం అందజేశారు. వంట సామగ్రి, బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనకు మెండుగా ప్రజామద్దతు

- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ చరిత్ర సృష్టించడం ఖాయం
- ప్రజాఆశీర్వాద పాదయాత్రలో జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



దెందులూరు బాలికల హైస్కూల్లో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ చరిత్ర సృష్టిస్తుందని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మెండుగా ప్రజామద్దతు ఉందని, ప్రజాబలం ముందు ప్రతిపక్షాలన్నీ చిత్తవడం ఖాయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. దెందులూరులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి చేస్తున్న ప్రజాఆశీర్వాద పాదయాత్రలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత నాడు– నేడు పథకంలో మంజూరై నిర్మించిన దెందులూరు బాలికల ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులను పాఠశాల హెచ్‌ఎం పాకలపాటి శ్రీదేవి అధ్యక్షతన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఒకే దృక్పథం, ఒకే ఆలోచన విధానం, కష్టపడే మనస్తత్వం కలిగిన వ్యక్తులన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి దెందులూరు ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో రెండవ సారి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, హస్తకళల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమం అమలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందన్నారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద పాదయాత్ర పెదవేగి మండలం దుగ్గిరాల నుంచి ప్రారంభమై దెందులూరు మండలం దెందులూరులో ముగిసిందన్నారు. రెండు మండలాల్లో 9 రోజులు 178 కిలోమీటర్లు పాదయాత్ర సంతృప్తినిచ్చిందన్నారు. వైఎస్సార్ సీపీ అన్ని విభాగాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తనతో పాటు నడుస్తూ తనను ఆశీర్వదించడం తనకు నైతికంగా మద్దతు తెలపడం తాను ఎన్నటికీ మరువలేనన్నారు. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆంధ్రాలో జగనన్న ప్రభుత్వమే ఏర్పడుతుందని దెందులూరు గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడటం తథ్యమన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరిరాజు, మండలాల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, కామిరెడ్డి నాని, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, జెడ్పీటీసీలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీలు తాతా రమ్యశ్రీ, బత్తుల రత్నకుమారి, ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, ఎంపీటీసీలు తాళ్ళూరి నాగరాజు, తోట విజయకుమారి, పులిపాటి ఆనంద్, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, పార్టీ నాయకులు సంపంగి వేణుగోపాల్ తిలక్, మండల వైస్ ఎంపీపీలు గొల్లా నాగరాజు, వేమూరి జితేంద్రకుమార్, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, నాలుగు మండలాల అన్ని విభాగాల వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు గృహసారథులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీదేవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు, సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటుకు కృషి చేశారు. దీంతోపాటు సత్ఫలితాల సాధనకు పాటుపడటంతో హెచ్‌ఎంను ఎమ్మెల్యే అభినందించారు.

వ్యవసాయ కూలీ కుమారుడు ఎస్సైగా ఎంపిక



దొంగల చక్రధర్

దెందులూరు: కొవ్వలిలొరి వ్యవసాయ కూలీ దొంగల మురళీకృష్ణ కుమారుడు చక్రధర్ 2016లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. అతను కానిస్టేబుల్‌గా పనిచేస్తూనే ఎస్సై పరీక్ష రాయడంతో శనివారం వెలువడిన ఫలితాల్లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చక్రధర్ ఎంపికయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ముక్కోటి ఉత్సవాలు



ఉంగుటూరులో ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు

ఉంగుటూరు: గోపీనాథపట్నం భక్తాంజనేయస్వామి ఆలయంలో ముక్కోటి ఉత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి లక్ష తమలపాకులతో దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు, కుటుంబ సభ్యులు పూజలు చేశారు. వెండి మహాతోరణం అలంకరణలో ఆంజనేయస్వామి కొలువై భక్తులు దర్శనమిచ్చారు. వేలది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించారు. సహస్ర దీపాలు వెలిగించి పూజలు చేశారు. గోపూజ, సహస్ర నామాలతో పూజలు, శ్రీరామపట్టాభిషేకం హోమం చేశారు. శ్రీశైలం, కాళహస్తి దేవాలయాల నుంచి వచ్చిన ప్రచార వాహనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు తదితరులు పాల్గొన్నారు.ఉంగుటూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.

ఘనంగా ఆలయంలో పూజలు

భీమడోలు: గుండుగొలనులోని సీతారామస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం వేకువజామున భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. ఆలయ ఫౌండర్ కొండా గంగా రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని గరడ వాహనంలో ఉంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

ఉత్తర ద్వారంలో కొలువైన స్వామి

భీమడోలు: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైష్ణవాలయాల్లో భక్తులతో పోటెత్తాయి. శనివారం తెల్లవారుజాము నుంచి ఆలయాల్లో ఉత్తర ద్వారంలో కొలువైన వైకుంఠనాథుని భక్తులు దర్శించుకున్నారు. ఆలయాల్లోని స్వామి వారిని విశేషంగా అలంకరించి ముస్తాబు చేసారు. భీమడోలులో పురాతన వేంకటేశ్వర, ఆంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ దంపతులు,భక్తులు దర్శించుకున్నారు. గుండుగొలనులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమడోలు జంక్షన్‌లో రూపకదేవాలయంలో వేంకటేశ్వర స్వామివారికి విశేష పూజలు చేసారు. మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, నాయకులు ఆకుల ప్రసాద్, కిలపర్తి భాస్కరరావు, బొబ్బిలి శ్రీను, పూడి పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు



నాగులదేవునిపాడు ఆర్‌సీఎం చర్చి వద్ద క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

దెందులూరు: క్రిస్మస్ పర్వదినానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సాల్వేషన్ ఆర్మీ ఆర్‌సీఎం, సీఎస్‌ఐ, పెంథికోస్తు, మన్నా చర్చిలను ముస్తాబు చేశారు. చర్చిలకు రంగులు వేసి, వివిధ రకాల విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. చర్చిల వద్ద ఏసు జననానికి ప్రతిబింబించే పశువుల పాక, క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ స్టార్, ఏంజెల్స్‌ను ఏర్పాటు చేశారు. నెల రోజులుగా శాంతాక్లాజ్ వేషధారణలతో చిన్నారులు గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

దెందులూరు: దెందులూరు ఆర్‌సీఎం చర్చిలో శనివారం సెయింట్ మేరిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ టీనా మరియా, ఫారీస్ క్రిస్ట్ ఫాదర్ అమ్మన్ రాజా ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ అమ్మన్‌రాజా, సిస్టర్ టీనా మరియా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. ఫాదర్, సిస్టర్ పాఠశాల, ఉపాధ్యాయులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రైస్తవ దేవాలయాలకు విద్యుత్ దీపాలంకరణ

పెదవేగి : క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలు ముస్తాబయ్యాయి. మండలంలోని వేగివాడ, విజయరాయి, కూచింపూడి, నడిపల్లి, పెదవేగి, కొప్పాక, పినకడిమి, దుగ్గిరాలలో ఉన్న పలు చర్చిలను రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. చర్చి ప్రాంగణంలో హ్యాపీ క్రిస్మస్ అక్షరాలతో రంగుల బెలూన్ల అలంకరణ, పశువుల పాకలు, క్రీస్తు జనన ఘట్టాలను తెలియజేసేలా సెట్టింగులు ఏర్పాటు చేసారు. ఆకర్షణీయంగా నక్షత్రాలను అలంకరించి చర్చిలు, ఇళ్ల వద్ద ఏర్పాటు చేస్తున్నారు. దేవాలయాల్లో, గృహాల పైనా, ప్రధాన కూడళ్లలో నక్షత్రాలను, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో అవి సుందరంగా దర్శనమిస్తున్నాయి.

రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా దాసరి లక్ష్మీనారాయణ

దెందులూరు: వైఎస్సార్ సీపీ రైతు విభాగ కమిటీ ఉపాధ్యక్షుడిగా దాసరి లక్ష్మీనారాయణని నియమించడం ఎంతో సంతోషంగా ఉందని కొవ్వలి కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము అన్నారు. శనివారం సొసైటీ కార్యాలయంలో లక్ష్మీనారాయణను రాము అభినందించారు. దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, వైస్ ఎంపీపీగొల్ల నాగరాజు, సర్పంచ్ ఇంటేటి మధులత తదితరులు రామచంద్రారెడ్డిని అభినందించారు.

యువజన విభాగం అధ్యక్షుడిగా గౌరిపర్తి : దెందులూరు మండలం యువజన విభాగం అధ్యక్షుడిగా మండల వైఎస్సార్ సీపీ యువనేత గౌరిపర్తి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఏలూరు రూరల్ మండలానికి కోడిచుక్కాల నాగేషు, పెదపాడు మండలానికి గోరింక జగదీష్, పెదవేగి మండలానికి చిట్టిబొమ్మ జగదీష్, మండల అధ్యక్షులుగా నియమితులయ్యారు. శనివారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాలను మండల అధ్యక్షులకు పంపారు.

మండల యువజన విభాగం అధ్యక్షుల నియామకం

ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుల పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం విడుదల చేసింది. ఆకుల రామ మణికంఠ(ఉంగుటూరు), మద్దుల రాజు(భీమడోలు), పుప్పాల వేంకటేశ్వరరావు(గణపవరం), వేగేశ్న జనార్దన గోవిందరాజు(నిడమర్రు)ను నియమించింది.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

ఉంగుటూరు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం యూత్‌లో క్రీడా స్ఫూర్తిని నింపే కార్యక్రమం అని ఏలూరు ఆర్డీవో ఖాజావలి అన్నారు. శనివారం ఉంగుటూరులో నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ విద్యార్థులు, అధికార్లు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా పోటీలు ఈనెల 26 నుంచి 36 రోజులు నిర్వహించనున్నట్టు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకుడు పుప్పాల చిన్నబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, జెడ్పీటీసీఈ కొరిపల్లి జయలక్ష్మి, నాలుగు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఈవోపీ ఆర్డీ షంషుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

భీమడోలు: క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని భీమడోలు ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ అన్నారు. భీమడోలు ఉన్నత పాఠశాలలో శనివారం ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌పై ఉద్యోగులకు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో 1, 2లు ఈదుపల్లి శ్రీనివాసరావు, అయినపర్తి భాస్కర్, ఈవోఆర్‌డీ సుందరి, గ్రామకార్యదర్శులు, పీడీలు పాల్గొన్నారు.